నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
17 జూలై 2024
పేజీలు 8

### ఇంజినీర్ల రోజు

తెలంగాణలో ఏటా జూలై 11న ఇంజినీర్ల రోజుగా నిర్వహిస్తారు. సాగునీటి రంగ పితామహుడు నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ జయంతి సందర్భంగా ఈ రోజును ఎంపిక చేశారు. 58 టీఎంసీల సామర్థ్యం కలిగిన నిజాం సాగర్‌తో పాటు తెలంగాణలో వివిధ ప్రాజెక్టులను నిర్మించింది ఆయనే. నవాబ్ అలీ జీవన సాఫల్య పురస్కారాన్ని ఎన్ఐటీ వరంగల్ విశ్రాంత డైరెక్టర్ పీజీ శాస్త్రి, విశ్రాంత ఇంజినీర్లు చంద్రమౌళి, జస్వంత్ కుమార్, కరీమ్‌లకు ఇచ్చారు.

## రోజులు-ప్రాముఖ్యత

**జూలై 12**

- ఏటా జూలై 12న మలాల రోజుగా నిర్వహిస్తారు. ఆమె పాకిస్థాన్‌కు చెందిన యువతి. మింగోరా అనే ప్రాంతంలో ఉండేది. 2007లో తాలిబన్లు ఆ ప్రాంతంలో బాలికలను చదువుకోనివ్వకపోవడాన్ని బీబీసీతో పంచుకోవడంతో ఆమెపై కాల్పులు జరిపారు. అత్యంత పిన్న వయసులో నోబెల్ బహుమతి పొందిన మహిళగా ఆమె రికార్డ్ సృష్టించింది.

**జూలై 11**

- ఏటా జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇతివృత్తం 'ఎవరిని విస్మరించరాదు, ప్రతి ఒక్కరిని పరిగణించాలి'. 1989 నుంచి ఈ రోజును నిర్వహిస్తున్నారు.

**జూలై 10**

- జాతీయ మత్స్య రైతుల రోజుగా జూలై 10న నిర్వహిస్తారు. వ్యవసాయ రంగంలో ఈ రైతుల పాత్రను హర్షించేందుకు ఉద్దేశించిన రోజు ఇది.




## ఆర్థికం

**ఆర్‌బీఐ**

- దేశ వ్యాప్తంగా ఆర్థిక సమ్మిళిత వృద్ధి మెరుగ్గా పురోగతి దిశగా వెళుతుందని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. అందుబాటు, వినియోగం, నాణ్యత అనే అంశాలను ఆధారంగా చేసుకొని రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక సమ్మిళిత వృద్ధిని రూపొందించింది. 2021లో ఈ సూచీలో 60.1% మార్కులు రాగా, 2024 మార్చిలో రూపొందించిన సూచీలో 64.2% మార్కులు దాటాయి.

**16వ ఆర్థిక సంఘం**

- అరవింద్ పనగారియా నేతృత్వంలోని 16వ ఆర్థిక సంఘానికి ఐదుగురు సభ్యులతో కూడిన ఒక సలహా మండలి రూపొందింది. ఇందులో పూనమ్ గుప్తా, డీకే శ్రీవాస్తవ, నీలకంఠ మిశ్రా, ప్రాంజుల్ భండారీ, రాహుల్ బజోరియా ఉన్నారు.

## వార్తల్లో వ్యక్తులు

**సౌమ్య స్వామినాథన్**

- జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమానికి ప్రధాన సలహాదారుగా సౌమ్య స్వామినాథన్ నియమితులయ్యారు. గతంలో ప్రపంచ ఆరోగ్య సంస్థలో ఆమె ప్రధాన శాస్త్రవేత్తగా పని చేశారు.

**రజత్ శర్మ**

- ఇండియా టీవీ చైర్మన్, ఎడిటర్ ఇన్ చీఫ్ రజత్ శర్మ న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్-డిజిటల్ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

**ఎలిసా డి అండా మద్రాజో**

- పారిస్ కేంద్రంగా పనిచేస్తున్న ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ సంస్థకు అధ్యక్షురాలిగా మెక్సికోకు చెందిన ఎలిసా డి అండా మద్రాజో నియమితులయ్యారు.

**హై సీస్ ట్రీటీ**




- హై సీస్ ట్రీటీపై సంతకం చేయడంతో పాటు ఆమోదించాలని భారత్ నిర్ణయించింది. గతేడాది జూన్ 19న ఐక్యరాజ్యసమితి దీన్ని ఆమోదించింది. ఏ దేశ తీరం నుంచి అయినా 200 నాటికల్ మైళ్ల వెలుపల ఉండే సముద్రపు భాగాన్ని హై సీస్ అంటారు. ఇక్కడ జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ఉద్దేశించిన ఒప్పందం ఇది. దీన్ని ఆమోదించిన ప్రపంచ తొలి దేశం పలావ్.

## జాతీయం

**సీఎస్ఐఆర్**

- గ్రామీణ, గిరిజన, రైతు సమూహాల జీవనోపాధి పెంపొందించేందుకు కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్, ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. సీఎస్ఐఆర్ ఆవిష్కరణలు వారికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతారు.

**డీపీఐఐటీ**

- దేశంలో లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించేందుకు డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి

**కోయినాలో తవ్వకాలు**

- మహారాష్ట్రలోని కోయినా-వార్న ప్రాంతంలో భూ కంపాలు, భూ పటలం అధ్యయనానికి ఆరు కిలోమీటర్ల లోతులో డ్రిల్లింగ్‌ను చేపట్టనున్నారు. 1962 నుంచి ఈ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తున్నాయి. శాస్త్రీయపరమైన అధ్యయనం చేపట్టడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడేందుకు వీలుంటుంది.

**ముస్లిం మహిళలకు భరణం**

- విడాకులు పొందిన ఇస్లాం మత మహిళలకు కూడా భరణం ఇవ్వాల్సిందే అని సుప్రీంకోర్ట్ తీర్పు చెప్పింది. సీఆర్‌పీసీ సెక్షన్ 125 అందరికీ వర్తిస్తుందని పేర్కొంది.

**దశాబ్ద ప్రణాళిక**

- 2030 నాటికి రహదారి ప్రమాదాలను 50% తగ్గించేందుకు దశాబ్ద ప్రణాళికను రాజస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ తరహా కార్యాచరణను ప్రకటించిన తొలి రాష్ట్రం ఇది. ఇందుకు ఐఆర్ఏడీ (సమీకృత రహదారి ప్రమాద దత్తాంశం) అనే అనువర్తనాన్ని అమలు చేయనుంది. ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు రహదార్లలో ప్రయాణించేటప్పుడు పరివర్తనలో మార్పు తీసుకురావడం ఈ విధానంలో ప్రధాన లక్ష్యం.



**మైకా గనులు**

- జార్ఖండ్‌లోని మైకా గనులను బాల కార్మిక వ్యవస్థలుగా జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్ ప్రకటించింది. ఈ ఘనతను దక్కించుకున్న భారత దేశ తొలి రాష్ట్రం ఇది.

## అంతర్జాతీయం

**అధిక ఆదాయపు సమూహంలో రష్యా**

- ఎగువ మధ్య తరగతి ఆదాయపు సమూహ దేశాల విభాగం నుంచి అధిక ఆదాయ దేశాల సమూహంలోకి రష్యా, బల్గేరియా, పలావ్‌లను ప్రపంచ బ్యాంక్ చేర్చింది. పశ్చిమ దేశాల నుంచి ఆంక్షలు ఉన్నప్పటికీ రష్యా వాణిజ్యం 6.8% పెరిగింది. సైనిక వ్యయంతో ఆర్థిక కార్యకలాపాలు ఆ దేశంలో పెరిగాయని ప్రపంచ బ్యాంక్ విశ్లేషించింది. రష్యా వాస్తవ ఆదాయం 3.6%, నామమాత్రపు ఆదాయం 10.9% పెరిగినట్లు వెల్లడించింది.

**జీవావరణ రిజర్వ్‌లు**

- కొత్తగా 11 జీవావరణ వ్యవస్థలను 'మ్యాన్ అండ్ బయోస్ఫియర్ ప్రోగ్రాం'లో యునెస్కో చేర్చింది. తాజాగా చేర్చిన 11 వివిధ దేశాలకు చెందినవి. దీంతో ఈ జాబితాలో మొత్తం బయోస్ఫియర్ రిజర్వ్‌ల సంఖ్య 759కి చేరింది. ఇవి 136 దేశాలకు చెందినవి. భారత్‌లో మొత్తం 18 జీవావరణ రిజర్వ్‌లు ఉండగా.. ఇందులో 12 యునెస్కో జాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం



చేర్చిన వాటిల్లో రెండు వేర్వేరు దేశాల్లో విస్తరించినవి కూడా ఉన్నాయి. ఈ తరహా బయోస్ఫియర్ రిజర్వ్‌లు ఈ జాబితాలో చేర్చడం ఇదే ప్రథమం. అవి.. 1. కెంపెన్-బ్రోక్ (బెల్జియం-నెదర్లాండ్స్), జులియన్ ఆల్ప్స్ (ఇటలీ, స్లోవేనియా).

**ఎండీఈవైఎస్**

- ఎండీఈవీఐఎస్ (మెడికల్ డివైజెస్ ఇన్ఫర్మేషన్ సిస్టం) అనే ఆన్‌లైన్ వేదికను ప్రపంచ ఆరోగ్య సంస్థ అందుబాటులోకి తెచ్చింది. వైద్య పరికరాలకు సంబంధించి ఎవరైనా సమాచారాన్ని సేకరించుకొనేందుకు ఇది వీలు కల్పిస్తుంది. వస్తు ఎంపిక, పొందడం తదితర విషయాల్లో సహాయకారిగా ఉంటుంది.

**తైవాన్-భారత్**

- సేంద్రీయ ఉత్పత్తులకు సంబంధించి పరస్పర అవగాహన ఒప్పందాన్ని భారత్, తైవాన్ కుదుర్చుకున్నాయి. భారత సేంద్రీయ కార్యక్రమం కింద ఉండే ఉత్పత్తులను భారత లోగోతో తైవాన్‌లో విక్రయించుకొనేందుకు అవకాశం కల్పిస్తారు. అలాగే తైవాన్ జాతీయ లోగోతో ఉండే ఉత్పత్తులను భారత్‌లో అమ్మేందుకు అనుమతి ఉంటుంది.

**బంగ్లాదేశ్**

- కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో బంగ్లాదేశ్ చేరింది. ఇప్పటికే ఈ కూటమిలో భారత్, శ్రీలంక, మాల్దీవులు, మారిషస్ ఉన్నాయి. ఐదో దేశం బంగ్లాదేశ్. వర్చువల్ పద్ధతిలో మారిషస్ నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో బంగ్లాదేశ్ చేరింది.

**చైనా**

- ప్రపంచంలో అతిపెద్ద, అధునాతన అత్యధిక ఉష్ణోగ్రత సూపర్ కండక్టింగ్ కేంద్రక సంలీన అణు రియాక్టర్‌ను చైనా రూపొందించింది. దీని పేరు హెచ్‌హెచ్ 70.

**రష్యా**

- 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలని భారత్, రష్యా నిర్ణయించాయి. ప్రధాని నరేంద్ర మోదీ రష్యాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని మోదీకి అందజేశారు. అలాగే రక్షణ సంబంధ ఆయుధాలు, పరికరాలను గతంలో లాగానే భారత్‌కు సరఫరా చేస్తామని రష్యా హామీ ఇచ్చింది. అలాగే ఆస్ట్రియాలోనూ నరేంద్ర మోదీ పర్యటించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సహాయం, వివిధ ఆర్థిక అంశాలకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకోవడంతో పాటు సాంస్కృతిక అంశాల్లోనూ సహకరించుకోవాలని నిర్ణయించారు.

**బెలారస్**

- షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్‌లో పదో సభ్య దేశంగా బెలారస్ చేరింది. చైనాలోని బీజింగ్ కేంద్రంగా పని చేసే సంస్థ ఇది. 2001 జూన్ 15న దీన్ని ఏర్పాటు చేశారు.

**ఆస్ట్రేలియా**

- పిచ్ బ్లాక్ పేరుతో ఆస్ట్రేలియాలో సైనిక విన్యాసాన్ని నిర్వహిస్తున్నారు. సుమారు 20 దేశాలు ఇందులో పాల్గొంటున్నాయి. జూలై 12న ప్రారంభమైన ఈ విన్యాసం ఆగస్ట్ 2 వరకు కొనసాగుతుంది.

**సుస్థిరాభివృద్ధి సూచీలో 11వ స్థానం**




- సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీ 2023-24లో తెలంగాణ 11వ స్థానంలో నిలిచింది. 74 మార్కులను ఈ సూచీలో తెలంగాణ రాష్ట్రం పొందింది. లింగ సమానత్వం అంశంలో అత్యంత వెనుకబడి ఉంది. ఆకలి బాధను తగ్గించడం, నాణ్యమైన విద్య, వాతావరణ పరిరక్షణ, పరిశ్రమలు, సృజనాత్మకత, మౌలిక సదుపాయాల విభాగాల్లో ఎల్లో జోన్‌లో కనిపించింది. నాణ్యమైన విద్యుత్తును అందించడంలో 100% మార్కులు సాధించింది. ఇంటింటికి నీరు అందించే విషయంలో 90 మార్కులతో 14వ స్థానంలో ఉంది.

**పద్మశ్రీ గ్రహీతలకు సాయం**

- పద్మశ్రీ పురస్కార గ్రహీతలకు రూ.25 లక్షల చొప్పున రాష్ట్ర ముఖ్యమంత్రి అందజేశారు. గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్ప,

## తెలంగాణ

వేలు ఆనందా చారి, కూరెళ్ల విఠలాచార్య, కేతావత్ సోంలాల్, ఉమామహేశ్వరి ఈ అవార్డులను అందుకున్న వారిలో ఉన్నారు.

**సామర్థ్య కేంద్రం**

- ఆతిథ్య రంగంలో ప్రసిద్ధి చెందిన మారియట్ ఇంటర్నేషనల్ సంస్థ త్వరలో తెలంగాణలో తమ అంతర్జాతీయ సామర్థ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఇందుకు రూ.300-400 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ వల్ల 1000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**సౌర విద్యుత్ ప్లాంట్లు**

- పొలాల్లో, బీడు భూములు, ప్రభుత్వ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలో 4 వేల మెగావాట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్లను నెలకొల్పేందుకు చేసిన విజ్ఞాపనను కేంద్రం అంగీకరించింది.



**సమస్యల పరిష్కారానికి నిర్ణయం**

- రెండు రాష్ట్రాల ప్రయోజనాలకు అనుగుణంగా అన్ని అంశాలను నిర్ణీత వ్యవధిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జూలై 6న రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం నిర్వహించారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి మూడంచెల విధానాన్ని అవలంబించనున్నారు.

1. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ముగ్గురు అధికారులతో ఒక కమిటీ
2. రాష్ట్రాల మంత్రులతో మరో కమిటీ
3. పై రెండింటిలో పరిష్కారం కాని వాటిని ఇద్దరు ముఖ్యమంత్రుల సమక్షంలో చర్చలు జరుపుతారు

- ఇతర నిర్ణయాలు- మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై ఉమ్మడిగా పోరాటం చేయాలని రెండు రాష్ట్రాలు నిర్ణయించాయి.

## క్రీడలు

**పతాకదారులు**

- పారిస్‌లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు పతాకదారులుగా పీవీ సింధు, శరత్ కమల్ ఆచంట ఎంపికయ్యారు. అలాగే చెఫ్ డి మిషన్‌గా గగన్ నారంగ్ నియమితులయ్యారు. ఈ ఏడాది జూలై 26 నుంచి ఆగస్ట్ 11 వరకు నిర్వహించనున్నారు. ఈ క్రీడల్లో పాల్గొననున్న భారత జట్టుకు అదాని సంస్థ స్పాన్సర్‌గా వ్యవహరించనుంది.

**గౌతం గంభీర్**



- భారత క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్‌గా గౌతం గంభీర్ నియమితులయ్యారు.

వి. రాజేంద్రశర్మ
ఫ్యాకల్టీ
9849212411

